ప్రజాశక్తి
శుక్రవారం 23 డిసెంబర్ 2022 5
శ్రీ సత్యసాయి







వేమన ఇతి వృత్తాన్ని తెలియజేసేలా వినుర వేమ నాటకంలో ప్రదర్శనలు...



వినురవేమన నాటకాన్ని తిలకిస్తున్న విద్యార్థులు, ప్రజలు

తెలుగు వెలుగు.. మహాకవి వేమన..!



ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్

◆ ఆయన సాహిత్యంతో సమాజ జాగృతం ◆ ఆలోచింపజేసిన వేమన నాటకం

◆ ముగిసిన బహుజన సాంస్కృతిక ఉత్సవాలు ◆ ఉత్సవాలకు 'అనంత' నీరాజనం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పదునైన సాహిత్యం... ప్రశ్నించే తత్వం.. జాతిని మేల్కొలిపే పదాలతో సమాజాన్ని జాగృతం చేసిన తెలుగు వెలుగు మహాకవి వేమన అని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్‌లో ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా జరుగుతున్న బహుజన సాంస్కృతిక ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఆఖరి రోజు 'వినురవేమ' మహాకవి యోగి వేమన జీవిత చరిత్రపై నృత్య నాటక రూపకాన్ని అభ్యుదయ అకాడమీ వారు ప్రదర్శించారు. చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ హరిత రాజగోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాలుగురోజులు పాటు జరిగిన సాంస్కృతిక ఉత్సవాలకు ప్రజలు 'అనంత' నీరాజనం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ హరిత రాజగోపాల్ మాట్లాడుతూ సమాజంలోనున్న అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా అనేక మంది మమనీయులు ఎంతగానో కృషి చేసారని తెలిపారు. అందులో వేమన ఒకరు అన్నారు. అటువంటి మహనీయల జీవిత ఇతివృత్తాల ఆధారంగా నాటక రూపకాన్ని ప్రదర్శించి నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ వేమనయ రాయలసీమ గడ్డపై జన్మించి ప్రపంచ పుటల్లో చెరగని స్థానాన్ని పొందారని కొనియాడారు. సమాజంలో మూఢవిశ్వాసాలు, చాందసవాదం, కుల, మత, ధనిక అంతరాలపై తిరుగుబావుట సంధించిన తొలి విప్లవ కవి వేమన అన్నారు. వేమన పద్యరచన సరళి మూడు వాక్యాలతో సూటిగా, సమగ్రంగా ఉండటం, పండితులకే కాక పామరులకు సైతం అర్థమయ్యే జీవిత సత్యాలుగా వేమన పద్యాలు ప్రసిద్ధికెక్కాయని తెలిపారు. శతాబ్దాల తరబడి ప్రజల నాలుకలపై వేమన పద్యం చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. సమాజంపై వేమన లేవనెత్తిన ప్రశ్నలు వందల సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ జావాబు దొరకనివిగానే ఉన్నాయంటే, వేమన ఎంతటి గొప్ప దార్శనికుడో అర్థం చేసుకోవచ్చు అన్నారు. అలాంటి మహనీయుల జీవిత చరిత్రను నేటి సమాజానికి తెలియజేడం అభినందనీయం అన్నారు.

నాటి స్మృతులు సాక్షాత్కారం...

వినురవేమ నాటక ప్రదర్శన నాటి పరిస్థితులు, స్మృతులను కళ్లకు కట్టినట్లు చూపింది అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు వేమన జీవిత చరిత్రను ఆద్యంతం అద్భుతంగా ప్రదర్శించారు. మానవుల విలాస, వ్యసనాలు, మూఢాచారాలు వెర్రితలలుగా జఠిలమై సమాజాన్ని పీడిస్తున్న సంఘటనలతో నృత రూపక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రజలు, విద్యార్థులు నాటకాన్ని ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఇలాంటి నాటకాలు నేటి సమాజానికి ఎంతో అవసరమంటూ పలువురు సాహితీవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసాదరెడ్డి, డాక్టర్ శంకరయ్య, ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల రాజేశ్వరీ, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్యచంద్ర, జిల్ల నాయకులు పరమేష్, సిఐటియు నాయకులు రామిరెడ్డి, రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆమెకు న్యాయం జరిగింది'..!

◆ ఫలించిన 12 ఏళ్ల పోరాటం

◆ వేతనం చెల్లింపుతో పాటు.. ఉద్యోగం కల్పిస్తూ చర్యలు

◆ కలెక్టర్, డిపిఒ ప్రత్యేక చొరవ ◆ అధికారుల 'స్పందన'పై పలువురి హర్షం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



సులోచన

భర్త మరణించాడు.. అనంతరం భర్త ఉద్యోగంలో ఆమె చేరింది. ఉద్యోగంలో చేరింది కానీ ఆమెకు వేతనం ఇవ్వలేదు.. ఉద్యోగ భద్రతా కల్పించలేదు. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 10 ఏళ్ల పాటు ఆమె వేతనం లేకుండా వెట్టిచాకిరీ చేసింది. తన సమస్యను గత దశాబ్దకాలంగా అధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద గోడువెల్లబోసుకుంటూనే ఉన్నా, ఎవరూ పట్టించుకోలేదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఆమె న్యాయపోరాటం కొనసాగించింది. ఈ పోరాటంలో ఎట్టకేలకు విజయం సాధించింది. ఆమె పని చేసిన రోజులకు వేతనం, ఇతర అన్ని సదుపాయాలనూ కల్పిస్తూ జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. అలుపెరగకుండా 10 ఏళ్ల పోరాటం సఫలీకృతం కావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేసింది. పోరాడి సాధించుకున్న ఓ మహిళ జీవితంపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

10 ఏళ్ల పాటు వేతనం కోసం పోరుసాగించిన ఆ మహిళ పేరు సులోచన. ఆమె కుటుంబంతో కలిసి గుత్తి పట్టణంలో నివసించేది. భర్త ముత్యాలు గుత్తి గ్రామ పంచాయతీలో స్వీపర్‌గా పని చేసేవాడు. అనారోగ్యంతో 2011లో మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో అతని భార్య సులోచనకు గుత్తి మున్సిపాల్టీలో స్వీపర్‌గా అప్పటి మున్సిపల్ కమిషనర్ 2012లో ఉద్యోగం కల్పించారు. గుత్తి పంచాయతీగా ఉన్న సమయంలో భర్త మరణించాడు. తరువాత గుత్తి మున్సిపాల్టీగా మారింది. ఈ సమయంలో మున్సిపాల్టీలోనే సులోచనకు ఉద్యోగం ఇచ్చారు. ఆమె ఉద్యోగంలో అయితే చేరింది కానీ వేతనం మాత్రం ఇవ్వలేదు. ఏ రోజుకైనా వేతనాలు వస్తాయని ఆశించి ఆమె ఆదే కార్యాలయంలో పని చేస్తూనే వచ్చింది. ఇలా రోజులు, నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా వేతనం రాలేదు. వేతనం ఇప్పించాలంటూ కన్పించిన ఉన్నతాధికారులు అందరికీ వినతులు అందజేస్తూనే ఉంది. చాలా మంది కలెక్టర్లకు సైతం వినతిపత్రం అందజేసింది. ఎవరూ ఆమె సమస్యను తీర్చలేదు. చేసేది లేక న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తనకు న్యాయం చేయాలంటూ హైకోర్టుకు వెళ్లింది. ఆమె వాదన విన్న హైకోర్టు బాధితురాలికి న్యాయం చేయాలని తీర్పును ఇచ్చింది. కోర్టు తీర్పును అమలు చేయడంలో కూడా జాప్యం జరుగుతూనే ఉంది.

కలెక్టర్ నాగలక్ష్మి 'స్పందన'... డిపిఒ చొరవ..

అధికారులకు వినతిపత్రాలు ఇచ్చే క్రమంలో భాగంగా బాధితురాలు సులోచన ఇటీవల అనంతపురం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని 'స్పందన' గ్రీవెన్స్‌సెల్‌లో కలిసి అర్జీ ఇచ్చింది. ఆమె కష్టాన్ని విన్న కలెక్టర్ చలించిపోయారు. బాధిత మహిళలకు న్యాయం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు. వెంటనే జిల్లా పంచాయతీ శాఖ అధికారి కెఎల్.ప్రభాకర్‌రావును పిలిచి సమస్యను తెలుసుకున్నారు. మహిళకు న్యాయం చేయాలని డిపిఒనూ ఆదేశించారు. డిపిఒ ప్రభాకర్‌రావు సైతం సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. సులోచన ఏ శాఖలో ఉద్యోగం ఇచ్చారు.? ఏ నిబంధనల మేరకు ఆమె పని చేసింది..? అన్న వివరాలపై ఆరా తీశారు. వేతనాలు చెల్లించడానికి వస్తున్న అడ్డంకులపై ట్రెజరీ అధికారులను సంప్రదించారు. కాగ సులోచన భర్త గుత్తి పంచాయతీగా ఉన్న సమయంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందాడు. సులోచనకు ఉద్యోగం వచ్చే సమయంలో గుత్తి మున్సిపాల్టీగా మారింది. దీంతో మహిళ పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగిగా రికార్డుల్లో ఉండడం.. నియామకం మున్సిపాల్టీలో ఉండడం వల్ల వేతనం అందకుండా పోయినట్లు డిపిఒ గుర్తించారు. నిబంధనల మేరకు పంచాయతీ రాజ్ శాఖ తరుపున సులోచనకు ఉద్యోగం కల్పించాల్సి ఉండగా, అప్పటి అధికారులు ఆమెకు మున్సిపాల్టీలో ఉద్యోగం ఇచ్చారు. ఈ రకంగా డిపిఒ మహిళకు జరిగిన ఇబ్బందిని గుర్తించారు. వెంటనే సమస్యను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్, ఆర్థిక శాఖతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇలా బాధితురాలి సమస్య పరిష్కారానికి అనుబంధంగా ఉన్న అన్ని శాఖల అధికారులతోనూ డిపిఒ మాట్లాడారు. అన్ని రికార్డులను ఒకచోటకి చేర్చి సమస్య చిక్కుముడిని విప్పారు. ఈ వివరాలు అన్నింటినీ 11-06-2022న రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ పరిశీలించిన అధికారులు కూడా ఈ అంశంపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. 9-12-2022లోగా బాధిత మహిళకు వేతనం, పూర్తి స్థాయి ఉద్యోగం, పిఆర్‌సి, ఇతర అరియర్స్, జాబ్ సీనియారిటీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు సులోచనకు 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయి రూ.27 లక్షలు ఆమె ఖాతాలోకి జమ చేశారు. ఉద్యోగాన్ని సైతం రెగ్యులరైజేషన్ చేసి ఆమె జీవితంలో వెలుగును నింపారు. ఓ మహిళ కష్టంపై సాటి మహిళగా కలెక్టర్ నాగలక్ష్మి స్పందించిన తీరు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కెఎల్.ప్రభాకర్‌రావు చూపిన చొరవపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. బాధితులకు సాయం చేసే ఇలాంటి అధికారులు ఎందరికో స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.



ప్రమాదానికి గురైన ఆటో

కూలీల ఇంట విషాదం

◆ ఆటో ప్రమాదంలో ఒకరు మృతి

◆ పలువురికి గాయాలు

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

కూలీల ఇంట విషాదం చోటు చేసుకుంది. పొట్టకూటి కోసం ఇతర గ్రామానికి వెళ్లిన కూలీలు ప్రమాదానికి గురయ్యారు. పనిముగించుకుని ఆటోలో వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓ మహిళా కూలీ మృతి చెందింది. మరో పది మంది గాయపడ్డారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం సమీపంలోని వెంకటాంపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి... చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని న్యామద్దల గ్రామానికి చెందిన 10 మంది కూలీలు వరినాట్లు వేసేందుకు గురువారం ఉదయం ఆటోలో ఒంటికొండ గ్రామానికి వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని అదే ఆటోలో మధ్యాహ్నం స్వగ్రామానికి బయల్దేరారు. ఆటో మండల కేంద్రం సమీపంలోని బాట పోలేరమ్మ గుడి వద్దకు రాగానే వెనుకవైపు గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆటో రోడ్డుపక్కన ఉన్న గుంతలోకి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో న్యామద్దల గ్రామానికి చెందిన నాగేపల్లి అంజక్క(55) అక్కకడికక్కడే మతిచెందింది. ఆటోలో ఉన్న 10 మంది కూడా గాయపడ్డారు. వీరిలో వీరమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. క్షతగాత్రులు అందరూ అనంతపురం ప్రభుత్వాసుత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ.. బాధితులకు ఆర్థిక సాయం

ఆటో ప్రమాదం విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పందించారు. చెన్నేకొత్తపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను బాధితులతో అడిగి తెలుసుకన్నారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించాలని వైద్యులకు సూచించారు. మృతి చెందిన కుటుంబానికి రూ.50వేలు, క్షతగాత్రులకు రూ.20వేల తక్షణ సాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. రోజు కూలి పనులు చేసుకునే కుటంబాలకు ఇలాంటి ఘటన జరగడం దురదష్టకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రూ.360 కోట్లతో 'జల్ జీవన్ మిషన్'.!

◆ 55 ఎల్‌పిసిడిలు ఇవ్వాలన్నది లక్ష్యం ◆ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకొచ్చేరా .?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



జల్ జీవన్ మిషన్ కింద అనంతపురం జిల్లాకు రూ.360 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఈ తాగునీటి పథకంకు ఈ నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతి ఇంటికీ నీటి కుళాయి కనెక్షన్ ఉండాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టారు. ప్రస్తుతం జిల్లాలో 75 శాతం ఇళ్లకు నీటి కుళాయి కనెక్షన్ ఉన్నట్టు గ్రామీణ తాగునీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) ఎస్ఇ ఎహసాన్ బాషా తెలిపారు. 2024 నాటికి ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందివ్వాలన్నది లక్ష్యమని ఆయన చెప్పారు. ఇందుకోసం దశల వారీగా పనులు చేపట్టడం జరుగుతోందని ఆయన వివరించారు. కొత్తగా ఏర్పడిన అనంతపురం జిల్లా వరకే చూస్తే మొత్తం 575 గ్రామ పంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 1068 ఆవాస ప్రాంతాలున్నాయి. 16.23 లక్షల జనాభా ఉంది. ఇందులో 4,26,438 లక్షల కుటుంబాలున్నాయి. ఇప్పటి వరకు 2,89,770 గృహాలకు నీటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. ఈ ఏడాది 78,632 గృహాలకు కొత్తగా కనెక్షన్లు ఇవ్వలన్నది లక్ష్యమవగా 36 వేల వరకు ఇప్పటికిచ్చారు. దాదాపు 75 శాతం ఇళ్లకు నీటి సౌకర్యం కల్పించారు. తక్కిన ఇళ్లకు 2024 నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం.

రూ.360 కోట్లు మంజూరు

ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి కనెక్షన్ ఇవ్వడం, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పరిచేందుకుగానూ ఈ ఏడాది రూ.360 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇందులో పాత పైపులైన్ల పునరుద్ధరణ పనులు కూడా సాగుతున్నాయి. ప్రధానంగా 30 ఏళ్ల క్రితం వేసిన ఎసి పైప్‌లైన్ కొన్ని చోట్ల దెబ్బతింటోంది. అదే విధంగా పంపింగ్ వద్ద మోటర్ల సామర్థ్యం తగ్గింది. వీటిని మార్పులు చేసే ప్రతిపాదనలను పెట్టారు. వీటితోపాటు కొత్తగా కక్కలపల్లి, ఆత్మకూరు తదితర ప్రాంతాలకు నీటిని అందించే పైపులైన్, శింగనమల నీటిని అందించే పైపులైన్ తదితర పనులను ప్రతిపాదించారు. ఇవన్నీ పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటిని చాలా వరకు ఇబ్బందుల్లేకుండా అందించేందుకు వీలుంటుందని ఆర్‌డబ్లుఎస్ అధికారులు చెబుతున్నారు.

కాంట్రాక్టర్లే ముందుకొచ్చేరా.?

ప్రస్తుతం ఏదైనా పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. టెండర్లు పిలిస్తే ముందుకొచ్చేవారు లేక, రెండు, మూడు సార్లు పిలిచే పరిస్థితి ఉంటోంది. గతేడాది జల్‌జీవన్ మిషన్, ఇతర పనులకు సంబంధించి కూడా రూ.102 కోట్ల పనులకుగానూ 900పైచీలుకు పనులకు టెండర్లు పిలిస్తే ఇప్పటి వరకు 600 పనులు మాత్రమే పురోగతిలోనున్నాయి. తక్కిన వాటికి కాంట్రాక్టర్ల సమస్యలతో పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పుడు ఈ ఏడాది విడుదలైన రూ.360 కోట్ల పనులు ముందుకు సాగాలంటే కూడా పెద్ద సవాల్‌గానే మారే పరిస్థితులు నెలకొన్నాయి. మండలాల వారీగా చేపట్టే ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయోనన్న సందేహాలు నెలకొన్నాయి.

లక్ష్యానికి చేరుకుంటాం

ప్రభుత్వం పెట్టిన లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఎక్కడా ఆటంకాల్లేకుండా సాధ్యమైనంత త్వరగా పునులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా అత్యంత ప్రాధాన్యతతోనే చేపడుతున్నాం.

ఎహెసాన్ బాషా ,
ఎస్ఇ ఆర్‌డబ్ల్యూఎస్.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి

ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్‌లో ప్రజాసంఘాల కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తినరసింహారెడ్డి, పోతుల నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, కెవిఎస్‌ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు వేమయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు ఇంతియాజ్, ఏపీ చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యకులు పోలారామాంజినేయులు, జింకాచలపతి. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, సీపీఎం పట్టణ కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి బయన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆయూబ్, జిల్లా సహాయ కార్యదర్శి జేవీరమణ, నాయకులు మహదేవ్, కుళాయప్ప నామాలనాగార్జున, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమరభేరి జాతాను జయప్రదం చేయండి

28న 'పురం' నుంచి ప్రారంభం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్

ప్రజాశక్తి-హిందూపురం

ఈ నెల 28న హిందూపురం నుంచి భీమవరం వరకు చేపట్టే కార్మిక సమర భేరి జాతను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ కోరారు. గురువారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడ్పీ శ్రీనివాసులు, ఈఎస్ వెంకటేష్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతాల నుంచి మూడు జాతాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. అందులో ఒకటి శ్రీకాకుళం, రెండు కుప్పం, మూడు హిందూపురం నుంచి ప్రారంభించిన ఈ మూడు జాతాలు జనవరి 2న భీమవరానికి చేరుకుంటాయని అన్నారు. ఈ నెల 28న హిందూపురంలో జరిగే జాతకు సిఐటియూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గఫూర్ హాజరై ప్రారంభిస్తారన్నారు. కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, ఉద్యోగుల హక్కులపై చేస్తున్న దాడిని తిప్పి కొట్టాలన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నింటినీ మానిటైజేషన్ పేరుతో వ్యాపారసంస్థల పరం చేయడం లక్ష్యంగా మోడీ ఆర్థిక విధానాలు అమలవుతున్నాయన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను ఏకపక్షంగా అమలు చేస్తూ కార్మిక హక్కులపై మోడీ ప్రభుత్వం తీవ్ర దాడి చేస్తోందని విమర్శించారు. సంఘ స్వేచ్ఛ, సమష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కులను బలహీనపర్చి, కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చాల నేదిబీజేపీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇఎస్ వెంకటేష్

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలు, నామమాత్రపు కనీస వేతనాలు, ఆందోళనలపై నిషేధం ద్వారా పెట్టుబడిదారీ వర్గానికి ఊడిగం చేసేలా కార్మిక వర్గాన్ని మారుస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే స్కీమ్ వర్కర్లు, చిరుద్యోగులపై కక్షకట్టి ఉద్యోగాల నుండి తొలగించి ఆ స్థానాల్లో వారి పార్టీ కార్యకర్తలను పెట్టుకోవడం ప్రారంభించిందని విమర్శించారు. అనేక చోట్ల మధ్యాహ్న భోజన కార్మికులకు రాజకీయ కారణాలతో తొలగించారన్నారు. విఇఎలను అనేక చోట్ల తొలగించిన వైసీపీ ఎమ్మెల్యేలు తమ వారితో భర్తీ చేశారన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటన పోరాటాలకు సంసిద్ధమవ్వాలన్నారు. ఉద్యోగ, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పన కోసం జరిగే కార్మిక సమరభేరి జాతలో పెద్ద ఎత్తున ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్, నరసింహప్ప, కోశాధికారి రామకృష్ణ, కమిటీ సభ్యులు అత్తర్ బాబా, నరేష్, నవీన్, రఘు, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఖాళీ పోస్టుల జాబితాను సిద్ధం చేయండి

కలెక్టర్ బసంత్ కుమార్

పుట్టపర్తి అర్బన్ : జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీల పోస్టుల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ బసంత్ కుమార్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అంగనవాడీ కార్యకర్తలు సహాయకుల భర్తీ విషయంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తిక్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి, ఆర్డీవోలు భాగ్య రేఖ, తిప్పే నాయక్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను సంక్రాంతి లోపు భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఖాళీల భర్తీకి ప్రభుత్వ నిబంధనలు మేరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఖాళీల భర్తీ ప్రక్రియ వేగవంతం చేయాలని అందుకు జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జాబితా పూర్తయిన వెంటనే జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆమోదించిన వెంటనే ప్రకటన విడుదల చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ఏడు క్లస్టర్లలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో పరిశీలించి జాబితాను వెంటనే తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడు క్లస్టర్ల సిడిపిఒలు నాగమల్లేశ్వర్ రెడ్డి, రమణమ్మ, శాంత లక్ష్మి, రాధిక, లక్ష్మీ, మహాలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అగళి విద్యార్థులు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన క్రీడాకారులు

అగళి : ఆగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్- 14 సాఫ్ట్ బాల్, బేస్‌బాల్ క్రీడావిభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఆపాఠశాల హెచ్‌ఎం గురుసిద్ధమూర్తి తెలిపారు. 8వ తరగతి చదువుతున్న కీర్తన, భూతేష్, బిందు సాఫ్ట్‌బాల్, ఆదినారాయణ బేస్‌బాల్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పిడి సంజీవరాయుడు తెలిపారు..

ఘనంగా కనకదాసు జయంతి

కొత్తచెరువు : మండల పరిధిలోనే ఎర్రపల్లిలో కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు జ్యోతులతో గురవయ్యల ఆటల పాటలతో ఊరేగింపు నిర్వహించారు. కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా నాయకుడు సామకోటి ఆదినారాయణ, నాయకులు లింగమయ్య, నాగరాజు, అంగడికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనవసర ఆరోపణలు మానండి

ఓబులదేవర చెరువు : మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిపై పెదరాసు సుబ్రమణ్యం అనవసర ఆరోపణలు చేస్తున్నారని వీటిని మానుకోవాలని తెలుగు యువత నాయకులు హెచ్చరించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీకి ద్రోహం చేసింది ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. ఇప్పటికైనా అనవసర ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు బూదిలి ఓబుల్ రెడ్డి, నారపు రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, శంకర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నల్లచెరువు: మండల పరిధిలోని తూపల్లికి ఉపాధి పథకం కింద రూ.9,50 లక్షలతో నిర్మిస్తున్న మట్టిరోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి రమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శకుంతల, ఎపిఒ మంజుల, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

గోరంట్ల : ఈనెల 27న పెనుగొండ లో జరిగే ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ కోరారు ఈ సందర్భంగా మహాసభలకు సంబందించిన కరపత్రాలను పట్టణంలో గురువారం విడుదల చేశారు. మహాసభలకు పట్టణంలోని ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శివారెడ్డి, చిన్న, ఆది తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంద్రూస్

పెనుకొండ : పట్టణానికి చెందిన అంద్రూస్ టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో అంద్రూస్ గురువారం టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు రవిశంకర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ చౌదరి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రామలింగ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు గొల్ల శంకర్, అత్తర్ ఖాదిర్ తదితరులతో పాటు క్రిస్టియన్ యూత్ పాల్గొన్నారు.

శస్త్రచికిత్సలకు 18 మంది ఎంపిక

ధర్మవరం టౌన్ : ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో యువర్స్ పౌండేషన్ సహకారంతో నిర్వహించిన కంటి పరీక్షలలో 18 మంది శస్త్రచికిత్సలకు ఎంపికైనట్లు ఆస్పత్రి అలిక్ అధికారి ఉరుకుందప్ప తెలిపారు. కంటి వెలుగుకార్యక్రమంలో భాగంగా 35 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 18 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేశామన్నారు. వీరిని అనంతపురంలోని సంచారం నేత్రవైద్యశాలకు పంపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ పౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్, సభ్యులు డాక్టర్ బీవీసుబ్బారావు, రమేశ్ బాబు, శ్రీధర్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమిని కాపాడండి

ఓబుల దేవర చెరువు: మండలంలోని సున్నంపల్లి పంచాయతీలోని గ్రామకంఠం భూమి కబ్జాకు గురైందని దానిని కాపాడాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా కోరారు. ఈ మేరకు మండలానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

కదిరి టౌన్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితుడికి వైసిపి రాష్ట్రసహాయ కార్యదర్శి బత్తల హరిప్రసాద్ ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని టివిఎన్ పల్లికి చెందిన శంకర్ తన భార్యతో కలసి ద్విచక్ర వాహనంలో వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డాడు. ఈ మేరకు శంకర్ స్థానిక అమీర్ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్ బాధితులకు బత్తల యువ సైన సభ్యుల ద్వారా పదివేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత


బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

హిందూపురం : అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యక్తికి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్సీ ఇక్బాల్ గురువారం బాధితుడికి అందజేశారు. హిందూపురం పురపాలక సంఘ పరదిలోని మోత్కుపల్లికి చెందిన క్రిష్టప్ప కరోనాతో పాటు బ్లాక్ ఫంగస్ వచ్చి ఓ ప్రవేటు అసుపత్రిలో చేరి మెరుగైన వైద్యం చేయించుకున్నారు. దానికి సంబందించి క్రిష్టప్ప ముఖ్యమంత్రి సహాయ నిధి కింద తనకు ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో బాధితుడికి మంజూరైన రూ. 7లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం తన కార్యాలయంలో బాదితుడికి ఎమ్మెల్సీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వార్డు కౌన్సిలర్ మారుతీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుల్లో అన్ని వసతులూ కల్పించాలి

పుట్టపర్తి రూరల్ : ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలకు సంబంధించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వాటిని అమ్ముకోవడానికి మార్కెట్‌యార్డ్‌లో అన్ని వసతులు కల్పిస్తామని అగ్రి అడ్వైజరి కమిటీ జిల్లా చైర్మన్ అవుటాల రమణారెడ్డి తెలిపారు.య ఈ మేరకు ఆయన గురువారం పుట్టపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్లు కార్యదర్శులు, సహాయ సంచాలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డులు తీర్చిదిద్దాలని, వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా నెలకొల్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్లు పుట్టపర్తి శ్రీనివాస్ రెడ్డి, మడకశిర జయరామప్ప, కదిరి సుజాతమ్మ, తనకల్లు ఈశ్వర్ రెడ్డితో పాటు ఆయా మార్కెట్ యార్డుల సెక్రటరీలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి శూన్యం

గుడిబండ : మండల పరిధిలోని జి.ఎస్ తండా, గుడ్డదహళ్లి గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆపార్టీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, శివకుమార్, దుర్గేష్, రాజన్న, శివన్న, చిత్ర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్ నిరాహార దీక్ష

ప్రజాశక్తి - రొద్దం

మండలంలో స్థానిక మహాత్మా గాంధీ జ్యోతిరావ్ బాపూలే పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు, తరగతి గదులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని గుత్తేదారుడు ధనుంజయరెడ్డి డిమాండ్ చేశారు. బిల్లులు అందక పోవడంతో కాంట్రాక్టర్ ధనుంజయ రెడ్డి గురువారం స్థానిక పాఠశాల ఎదుట నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ధనుంజయరెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు బాబులే పాఠశాలలో దాదాపు 17 లక్షల రూపాయలు వెచ్చించి రెండున్నర సంవత్సరాల క్రితం పనులు పూర్తిచేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు తనకు యాభై పైసలు కూడా అందలేదని వాపోయాడు. బిల్లులు రాకపోవడంతో 20 రోజుల క్రితమే పాఠశాలకు తాళాలు వేసే ప్రయత్నం చేశానన్నారు. అయితే ప్రిన్సిపల్ గోపాల్ ఉన్నతాధికారులతో మాట్లాడి బిల్లులు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చాడన్నారు. అయితే ఇంతవరకు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక నానా తంటాలు పడుతున్నానని వాపోయాడు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గురువారం పాఠశాల ముందర ఆమరణ నిరసన దీక్ష దిగినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గోపాల్ ధనుంజరెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఉన్నతాధికారులకు సమస్యను వివరిస్తానని నిరాహార దీక్ష విరమించాలని కోరారు. బిల్లులు అందే వరకు తాను దీక్షను విరమించబోనని రాత్రింబవళ్లు ఇక్కడే కూర్చుంటానని ధనుంజరెడ్డి తేల్చిచెపారు. ధనుంజయరెడ్డికి కొంతమంది మద్దతు తెలిపారు.



నిరాహారదీక్షలో కూర్చొన్న గుత్తేదారుడు, తదితరులు

పార్టీ బలోపేతానికి కృషి

బుక్కపట్నం : రాబోయేఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి పార్టీ శ్రేణులను కలుపుకొని పనిచేస్తానని టిడిపి సీనియర్ నాయకులు, విద్యాసంస్థల అధినేత పెదరాసు సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం టిడిపి నాయకులు మాట్లాడిన మాటల్లో వాస్తవం లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు ద్రోహం చేయలేదన్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఎదిగానని తెలిపారు. ఎన్నికలలో అభ్యర్థుల గెలుపునకు కృషి చేశానని ఎవరితోనూ డబ్బులు ఆశించలేదని తెలిపారు. పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు నియోజవర్గ పెదరాసు వీరయ్య మెమోరియల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వారాదప్ప, అగ్రహారం లక్ష్మీనారాయణ, చెన్నప్ప, భాస్కర్, మేకల రాజు, గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాటా తెలుగు మహాసభలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

ప్రజాశక్తి కదిరి టౌన్


ఆహ్వానపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో 2023 జూన్ 30 నుంచి జూలై 2 వరకు డల్లాస్‌లో నిర్వహించే నాటా తెలుగు మహాసభలకు స్థానిక ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఉత్తర అమెరికా తెలుగు సమితి వారు గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ని ఆయన నివాసంలో కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాటా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శనివారపు వెంకటరామిరెడ్డి, నాటా సేవ్ డేస్ కోఆర్డినేటర్ పెనుబోలు రాజీవ్ రెడ్డి, నాటా ఇండియా కోఆర్డినేటర్లు మండ పార్థసారథి రెడ్డి, అల్లా ప్రహల్లాద రెడ్డి, నాటా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దువారు మునిశేఖర్, టాటా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అల్లా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ బస్సులను సీజ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి కదిరి టౌన్

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబ్జాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక్ల ఎంవిఐ వరప్రసాద్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాబ్జాన్ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం బస్సులో సిట్టింగ్ పర్మిషన్ కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తరలిస్తున్నారు. అధికమొత్తంలో రవాణా ఫీజులు వసూలు చేసి విద్యార్థులను సంతల్లో పశువుల్లాగా బస్సుల్లో రవాణా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, రాజు, యశ్వంత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'ల నియామకం పారదర్శకంగా చేపట్టాలి : సిపిఎం

చిలమత్తూరు : ఆశాకార్యకర్తల నియామకం రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గకుండా ప్రతిభ ఆదారంగా పారదర్శకంగా చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల నియామకానికి ఇంటర్వ్యూలు జరిగి వారం రోజులు కావొస్తున్నా ఇప్పటి వరకు పూర్తీ స్థాయిలో నియామకం చేపట్టకపోవడం, ప్రకటించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. నియామక ప్రక్రియ పూర్తీగా "రాజకీయంగా జరిగిందన్న చర్చ మండల వ్యాప్తంగా జరుగుతోందన్నారు. కావున వెంటనే ఆశాల నియామకంపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్, రామచంద్ర, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం : ఎమ్మెల్యే


గృహ మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

నల్లమాడ : పక్కా గహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక హౌసింగ్ కార్యాలయం వద్ద గురువారం గృహ లబ్ధిదారులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వాలెంటీర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. బిల్లుల మంజూరులో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిధిలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్మాణాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులతో పాటు ఎంపీపీ సునీతాబాయి, మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, తహశీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, ఏపీవో సూర్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : మండలంలో హౌసింగ్ లబ్ధిదారులు, అధికారులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారులందరూ పూర్తిస్థాయిలో గృహ నిర్మాణాలు చేసుకోవాలని అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఆయన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో పోలప్ప, హౌసింగ్ డిఇ నాగరాజు, మండల టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ పర్వీన్, జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా - ఒకరు మృతి

తలుపుల : మండల పరిధిలోని బత్రేపల్లి రేణిమానమిట్ట సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. విద్యుత్ స్తంభాలను తీసుకెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడటంతో కార్తీక్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరు బాబావలి, శేషాద్రికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వారిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కార్తీక్‌కు ఇటీవలే వివాహమైంది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మక్బూల్‌బాషా తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కనగానపల్లి : మండల పరిధిలో ముత్తవకుంట్ల గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన హరి, సురేష్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరిటాల సునీత గురువారం పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు యాతం పోతలయ్య, నెట్టం వెంకటేష్, రామ్మూర్తి నాయుడు, ముకుంద నాయుడు, సర్పంచి రామాంజినేయులు, తెలుగుయువత సురేష్ చౌదరి, ఛైతన్య తదితరులు పాల్గొన్నారు.

కురుబల ఐక్యతకు కృషి


ఎన్నికైన కమిటీ సభ్యులతో నాయకులు

బుక్కపట్నం : కురుబల ఐక్యత కోసం పనిచేస్తామని ఆసంఘం మండల నాయకులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మండల కురుబ సంఘం నూతన కమిటీని కురుబ సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ కురుబల అభివృద్ధికి కృషి చేస్తామని , కురుబల సమస్యలపై పార్టీలకు అతీతంగా పనిచేస్తామని చెప్పారు. గౌరవాధ్యక్షులుగా శంకరప్ప, అధ్యక్షులుగా సురేంద్ర, ఉపాధ్యక్షుడిగా విజయ రంగా, ప్రధాన కార్యదర్శిగా కుమార్, నాగరాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా నాయకులు శివానంద, ఆదినారాయణ, సురేంద్ర ప్రసాద్, సామకోటి ఈశ్వరయ్య, మల్లికార్జున, మంజునాథ్, మారుతి, విజయ్ కుమార్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

హిందూపురం : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు పేరొన్నారు. గురువారం స్థానిక శ్రీకంఠపురం 8వ వార్డు సచివాలయం ఆధ్వర్యంలో చిన్మయ పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ -ప్లాస్టిక్ నియంత్రణలో మన పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభా కనబర్చిన విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెట్ భీమరాజు, రఘునందన్, ప్రిన్సిపల్ వీరేశయ్య, సచివాలయ సెక్రటరీలు కవిత, మంజుళ, హనీల, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పరిహారం అందిస్తాం

గోరంట్ల : మండలంలో పుల్లేరు గ్రామంలో జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందిస్తామని ఆర్డీవో భాగ్యరేఖ తెలిపారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆర్డీవో మాట్లాడుతూ మండలంలోని కొండాపురం, పులేరు, బూదిలి రెవెన్యూ గ్రామాల్లో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి రైతుల నుండి భూములు సేకరిస్తున్నామన్నారు. జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని చెప్పారు. ఈసందర్భంగా రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, సర్పంచులు రైతులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కొత్తచెరువు : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని లోచర్ల పంచాయతీలోని గుంటిపల్లి గ్రామానికి మామిండ్లకుంట క్రాస్ నుండి 42 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. అలాగే మీర్జాపురం పంచాయతీలోని దేవరపల్లి కి వెళ్లే రహదారికి ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిధులు మంజూరు కావడంతో ఈ రహదారి పనులు పూర్తి అయ్యాయి.ఈ రహదారిని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, సర్పంచులు గంగులమ్మ చెన్నారెడ్డి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, నాగభూషణ్, రమణారెడ్డి, మన్నేరి ప్రసాద్, రామాంజనేయులు, ఎంపిడివో సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, పిఆర్ డిఇ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బత్తలపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయనిధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన బత్తలపల్లి సత్యసాయి నగర్, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, మైనార్టీ కాలనీలోనూ ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ కోటి సుధ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో , ఎంపీపీ గుర్రం వనజ, సర్పంచు కాసమ్మ, ఉప సర్పంచు కోటి గోపినాథ్, కోటి సురేష్, తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీవో మనోహర్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు : ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

ఎంఇఒ, హెచ్‌ఎంపై ఆగ్రహం : పద్ధతిగా ఉద్యోగాలు చేయనప్పుడు ఎందుకు ఉద్యోగాలు అంటూ ఎంఇఒ చాముండేశ్వరి, హెచ్‌ఎం నాగరత్నమ్మలపై ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పాఠశాలలో ట్యాబ్లను పంపిణీ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు పలు సమస్యలను తీసుకెళ్లారు. అభివృద్ధి పనులకు సంబందించి నిధుల విడుదల సమస్యలపై ఆయన హెచ్‌ఎం, ఎంఇఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజన ఏజెన్సీ నిర్వహకులు తమకు బియ్యం సరిగా ఇవ్వడంలేదని ఫిర్యాదు చేశారు. పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు.

కదిరి టౌన్ : జగనన్న పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. గురువారం కదిరి మున్సిపాలిటీ, కుటాగుళ్ల -3 వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి యువ నాయకులు ప్రణీత్ రెడ్డితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము గంగాదేవి శంకర, ఎస్ఎండి ఇస్మాయిల్, కౌన్సిలర్లు ఆవుల స్వామి, మహమ్మద్, రంగారెడ్డి, టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు తదితరులతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండలంలోని కొడిగినహళ్లిలో పంచాయతీలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజాసంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామప్ప, శ్రీరాములు, ప్రభాకర్, చిక్కన్న, నారాయణ, మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

గణితం ఆవశ్యకతను గుర్తించాలి

పరిగి : గణితం యొక్క ఆవశ్యకతను గుర్తించినప్పుడే విద్యార్థులు అత్యున్నత శిఖరాలకు ఎదిగే అవకాశం ఉందని గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత కార్యదర్శి నాగభూషణ శర్మ అన్నారు. జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని కొడిగినహళ్లి గురుకుల పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీధర్‌బాబు, పాఠశాల ప్రిన్సిపల్ ఇబ్రహీంతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం : దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి శ్రీనివాస రామానుజం అని సువర్ణ భారతీ జూనియర్ కళాశాల నీలకంఠరెడ్డి అన్నారు. శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని పట్టణంలో సువర్ణ భారతీ జూనియర్ కళాశాల, ఎస్‌డిజిఎస్, ఎంజిఎం, బిట్, సప్తగిరి, బాలయేసు, ఎన్ఎస్‌పిఆర్, బాలికల కళాశాలతో పాటు కొడిగేనహళ్లి గురుకుల పాఠశాలలో గణిత విభాగం ఆద్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సువర్ణ భారతీ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సువర్ణ భారతీ జూనియర్ కళాశాల నీలకంఠరెడ్డి మాట్లాడుతు నిత్యజీవితంలో గణితం అవసరం ఎంతైనావుందన్నారు. ప్రతి ఒక్కరూ రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని గణిత శాస్త్రంలో బాగా రాణించాలన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన గణిత నమూనా ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంజిఎంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సురేష్ కుమార్, బుడిగి శ్రీనివాసులు, అరుణకుమారి, ఉపాధ్యాయులు, సప్తగిరిలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ నారాయణరెడ్డి, మంజూనాథ్, గణిత విభాగం అధిపతి మధుసుధన్, గణిత అధ్యాపకులు నాగేంద్ర కుమార్, ఆనంద్ కుమార్, సుమలత, పుష్పాంజలి, గాయిత్రి తదితరులు పాల్గొన్నారు. బాలయేసులో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మేన్, ప్రిన్సిపాల్ బలరామి రెడ్డి, గణిత ఉపన్యాసకులు రాధాకృష్ణ, సుజాత పాల్గొన్నారు. బిట్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, కళాశాల గణిత ప్రొఫెసర్ డాక్టర్ శివ కామేశ్వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని గ్లోబల్ జన్, ప్రగతి పాఠశాలలో గురువారం ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు జి . సురేష్ కుమార్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, మంజు వాణి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, గణిత అధ్యాపకురాలు ఇందువదన తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: నేటి ఆధునిక సాంకేతిక యుగంలో మానవ మనుగడకు గణిత శాస్త్రానికి అత్యంత ప్రాధాన్యత ఉందని ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, వెంకటరాముడు, రామ్మూర్తి, గోపాలరావు, నాగభూషణం, విష్ణు వర్ధన్, సోమశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లికార్జున్, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నజీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు